

రంగపతి రైల్వేప్లాట్‌ఫారం మీదకు వచ్చేసరికి సరిగ్గా రైలు రావడానికి ఒక అరగంట టైముంది. రైలు తప్పిపోకుండా వుండేందుకూ, రైలులో తనకు అనుకూలంగా కూచోటానికి సీటు దొరికేందుకూ తన ప్రయత్నంగా అలా ముందే వచ్చి కూచున్నాడు. అయితే రైలు ఎప్పుడొచ్చినా ఆలస్యంగా మాత్రమే వస్తుందనీ, మహా వస్తే సరయిన టైముకే వస్తుందనీ, కానీ అంతకంటె ముందు మాత్రం రాదనీ రంగపతికి తెలుసు. మరి తెలిసీ గూడా అంత ముందు ఎందుకొచ్చాడన్నది ప్రశ్న! అది రంగపతి వ్యక్తిత్వానికి సంబంధించిన విషయం. తనకు తానుగా తనకోసం నిర్ణయించుకున్న కొన్ని మూల సూత్రాలు అమలు జరపడంలో అదొక భాగం. రైలు టైముకు వచ్చినా ఆలస్యంగా వచ్చినా అది రైలుకు సంబంధించిన విషయం. తనమటుకు తను ముందుగా రావటం తన బాధ్యత. నిజానికి ఏపని చెయ్యాల్సి వచ్చినా ఒక పథకం అవసరం. ఈ పథకం అనేది 'రైలుకు రావడం'లాటి సాధారణమైన పనులు చేయడానికే కాదు. అలాటి చిన్న చిన్న పనుల దగ్గర నుంచి జీవితాలు బాగు చేసుకోవడం వరకూ అవసరమే! ఈ విషయాన్ని గురించి ఇప్పటికి ఎంత మందితోటో తర్కించాడు రంగపతి. ఇంతవరకూ ఎన్నడూ ఈ విషయం మీద మాత్రం తను ఆవగింజంత గూడా రాజీపడలేదు ఎవరితోనూ.

అలాటి పథకమే లేకపోతే ఈనాడు మధు ఇంత స్థితిలో వుండేవాడే కాదు. ఆ కరణంగారి కొడుకులా ఎందుకూ వక్కి రాకుండా పోయేవాడే! మధును తల్చుకున్నప్పుడల్లా రంగపతి హృదయం ఒక రక

మయిన గర్వంతో నిండుతుంది.

మధు తన చెల్లెలి కొడుకు. ఆమె పోతూ పోతూ మధును రంగపతి చేతిలో పెట్టింది. రంగపతి మధును అడ్డాలలో పసివాడినిగా చేరదీసి పెంచి పెద్దచేసి చదివించి ఎం.ఎ. పూర్తిచేయించాడు. పట్నంలో మంచి వుద్యోగం సంపాదించుకునేలా చేశాడు. అయితే తనకు మగ సంతతి లేకపోవడం మధు మీద అంత శ్రద్ధ చూపించటానికి ఒక కారణమైతే కావచ్చు. ఏదయినా రంగపతి మధును ప్రయోజకుని చేశాడు. తన చెల్లెలుపోయే నాటికి వున్న మధు ఆస్తిని తన ఆస్తితో పాటు రెండు రెట్లు చేశాడు. ఇక తన ఒక్కగా నొక్క కూతురు పద్మను మధుకిచ్చి మూడుముళ్ళువేయిస్తే తన బరువు బాధ్యతలు తీరినట్లే. రానున్న మాఘ మాసంలో మంచి ముహర్తాలున్నాయి. మధు చేత ఒక నెలరోజులు శలవు పెట్టించాలి. పెళ్ళికి కావలసిన చీరసారెలు పట్నంనుంచి కొనితేవాలి! ఇవి ముఖ్యంగా రంగపతికి పట్నంలో వున్న పనులు.

రంగపతి స్టేషనుకు వచ్చినప్పుడు ప్లాట్‌ఫారం దాదాపు నిర్మానుష్యంగా వుంది. దూరంగా టీకొట్టువాడు రైలు బొగ్గు కుంపటి కిరసనాలుపోసి అంటిస్తున్నాడు. పుస్తకాలమ్మే దుకాణంలో అమ్మకందారు కొట్టు తనదికానట్టు ఒక ఇంగ్లీషు నవల పుచ్చుకుని అందులో పూర్తిగా మునిగి పోయాడు. రైల్వేపోర్టర్లు ఓ పదిమంది ప్లాట్‌ఫారం మధ్యలో కూచుని ఏదో ఆటయి వుండాలి—ఆడుతున్నారు. పక్క ప్లాట్‌ఫారంలోనూ ఆపై ప్లాట్‌ఫారంలోనూ జనం సందడిగానే వున్నారు. పోర్టర్లు సామాన్లు మోస్తున్నారు. మరి ఇక్కడ వీరిలా కులాసాగా కాలక్షేపం ఎందుకు చేస్తున్నారో రంగపతికి అర్థంకాలేదు. పోర్టర్లలోనూ ఏదో కట్టు వుండివుంటుంది. వుండితీరాలి! ఒకడి ప్లాట్‌ఫారంమీదకు మరొకడు పోగూడదనో, ఒకడి టైములో మరొకడు పనిచెయ్యగూడదనో...

టీకొట్టు తాలూకు కుంపటి బాగా అంటుకుంది. దానిమీద టీ కాస్తున్నారు. తినేవస్తువు లేవేవో తెగ అర్చిక బుట్టలకింద అమరుస్తున్నాడు. రైలు రావటానికి మరో పదిహేనునిమిషాలుంది. రంగపతి ఒక సిమెంటు బల్లమీద తన చేతిసంచి పక్కన పెట్టుకుని కూచున్నాడు. పక్క జేబులోంచి గడియారం తీసి చూసుకున్నాడు. నెమ్మదిగా కదులుతూంది. తను అనవసరంగా మరీ ముందు వచ్చాడేమోననిపించింది రంగపతికి. అలా అనిపించడం తన తత్వానికి పడదు. వెంటనే తేరుకున్నాడు. ఏమిటో ఈజనం! ఆఖరినిముషందాకా మీనమేషాలు లెక్కపెడుతూ కూచుని చివరికి హడావిడిలో ఖంగారుపడి పడుతూ లేస్తూ పరుగులు తీసి పని పాడుచేసుకోవడం తప్పించి ముందుగానే మేలుకుని జాగర్తపడడం వీళ్ళకు అలవాటు లేదు. తను ఎంతమందిని చూడలేదు రైలు అందలేదంటూ తిరిగి వచ్చినవాళ్ళను

'ఏమండోయ్ రంగపతిగారూ! అబ్బాయిని చూడడానికా ప్రయాణం కట్టారు' పలకరించాడు పద్మనాభం.

'మరే!...చూసి చాలా రోజులైందని బయల్దేరా! అది సరే మీరేమిటి ఇలా వచ్చారు' పక్కకు జరిగి పద్మనాభానికి కూచునేందుకు చోటు చూపిస్తూ అన్నాడు రంగపతి.

'ఆ! ఏంలేదండి! మా మూడోఅమ్మాయి వస్తానని వుత్తరం రాసింది. ఎదిగిన పిల్లలున్నారనేగాని అక్కరకు వుపయోగపడేందుకు ఒక్కడూ చేతికందడు. అమ్మాయిని తీసుకెళ్ళటానికి నేనే వచ్చా!'

'అల్లుడు రావటల్లేదా!' అడిగాడు రంగపతి.

'శలవు దొరకలేదట. అమ్మాయిని పంపుతున్నట్టు వుత్తరం రాశాడు.'

'అదేమిటండి! పెళ్ళయిన తర్వాత మొదటి పండుగ గదా! అతగాడూ వస్తే ముచ్చటగా వుండేదిగా!...'

'ఏం చేస్తాం చెప్పండి!...ఇంకా నయం. అమ్మాయినయినా పంపుతున్నాడు. అదే పదివేలు...' అన్నాడు పద్మనాభం నిస్పృహలోనే కొంత తృప్తిని వ్యక్తంచేస్తూ.

రంగపతికి జాలేసింది...సర్ది చెప్పుకున్నాడు. ఎవరి అదృష్టం వారిది. తనకలాంటి బాధలుండవు. మధు తన మేనల్లుడు. కాబోయే అల్లుడు. అంతకుమించి తన చేతులమీద పెరిగినవాడు. ఇద్దరిని చిలకా గోరింకల్లా చూసుకుంటూ తనూ వాళ్ళదగ్గరేవుండి శేష జీవితం గడుపుకోవచ్చు.

'సరే! అమ్మాయి వివాహం ఎప్పుడు చేస్తారండి! అబ్బాయి చదువు పూర్తయి వుద్యోగంలోకూడా చేరాడు గదా!...'

'వస్తున్న మాఘమాసంలో చెయ్యాలని సంకల్పం. అసలు నా ఈ ప్రయాణంగూడా అందుకే! చూశాముగా... వుద్యోగాల్లో వున్నవాళ్ళకు శలవుదొరకటం ఎంత కష్టమో! అందుకే ముందుగానే మేల్కొని అబ్బాయి చేత శలవుపెట్టిద్దామని...'

మధ్యలోనే అందుకున్నాడు పద్మనాభం!

'మీకేమండి అదృష్టవంతులు. ఏకష్టం లేకుండానే బంగారు పిచ్చికలాంటి అల్లుడిని సంపాదించారు...' అన్నాడు రంగపతి అదృష్టానికి నిజంగానే సంబరపడుతూ.

పద్మనాభం అలా నిరాడంబరంగా తన అదృష్టాన్ని మెచ్చుకుంటుంటే రంగపతికి మనసంతా సంతోషంతో నిండింది. రైలు వచ్చే టైమయినట్టుంది. గంట కొట్టారు.

'వస్తానండి. టైమయినట్టుంది...'

హైదరాబాదునుంచి వచ్చే రైలూ, హైదరాబాదు వెళ్ళే రైలూ స్టేషనుకు ఒకేసారి రావాలి. పద్మనాభం హైదరాబాదు నుంచి వచ్చే రైలుకోసం ఓవర్ బ్రిడ్జి మీదగా అవతలి ప్లాట్‌ఫారంమీదకు వెళ్ళాడు. రంగపతి ఎక్కవలసింది హైదరాబాద్‌వెళ్ళే రైలు.

సంచి చేతిలోకి తీసుకుని నిల్చున్నాడు రంగపతి.

పద్మనాభం మంచివాడు. లోపలొకటి బైటకొకటి పెట్టుకునే రకంకాదు. అందుకే తనకు పద్మనాభమంటే అభిమానం. అందరూ ఇతనిలా వుండరు. కళ్ళతో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తారు. ఆ కోవకు చెందినవాడే ప్లీడరు గుమస్తా ఆంజనేయశర్మ. చేస్తున్న వృత్తికి సరిగ్గా సరిపోయింది అతని బుద్ధిగూడా. మధు ఎం. ఏ. చదివి ప్రయోజకుడౌతున్నాడంటే శర్మ కళ్ళలో నిప్పులు పోసుకున్నాడు. కోర్టుపనిమీద ప్రతినెలా కనీసం రెండుసార్లయినా హైదరాబాదు పోయి వస్తుంటాడు శర్మ. అలా వెళ్ళి వచ్చిన ప్రతీసారీ మధును గురించి ఏదో ఒకటి చెప్తూనే వుండేవాడు. స్నేహితుల్తో కలిసి సిగరెట్లు తాగుతున్నాడనో, గుర్రప్పందాల దగ్గర డబ్బంతా తగలేస్తున్నాడనో, క్లబ్బుల్లో తాగి తందనాలాడుతున్నాడనో! మొదట్లో శర్మ మాటలకు

మనమే కలతపడ్డ మాట నిజమే. అందుకే తనంతట తనే హైదరాబాదు ప్రయాణం కట్టి హాస్టలుకు వెళ్ళి మరీ చూసి వచ్చాడు. తనకు తెలిసిన వాళ్ళను మధు ప్రవర్తన గురించి అడిగి తెలుసుకుని శర్మ చెబుతున్న వాటిల్లో సత్యం లేదని నిశ్చయించుకు వచ్చాడు. అన్నిటికీ మించి మధు ఫస్టు క్లాసులో ప్యాసయి యూనివర్సిటీ మొత్తం మీద మార్కులు తెచ్చుకోవడంతో అసలు నిజం తనకు తెలిసిపోయింది. మధు బాగు పడుతుండడం చూసి శర్మ ఎంత అక్కసు పడుతున్నాడో తనకు అర్థమయింది.

నిజానికి వయసులో చిన్న వాడూ, పట్నంలో చదువుతున్నవాడూ ఒకసారి సరదాగా స్నేహితుల్తో సిగిరెట్టు కాల్చడమూ, ఎప్పుడయినా ఓసారి క్లబ్బుకు పోవడమూ, ప్రతి ఏడాదీ జరిగే గుర్రపు పందాలు సరదాగా ఓసారి చూడడమూ ఏమంత క్షమించరాని నేరాలని తను అనుకోడు. అక్కసు కాకపోతే నిజానికి శర్మకెందుకు! ఏమిటో ఈ మనుషులు! నిన్నటికి నిన్న కూడా శర్మ మధు గురించి తాజాగా చూసిన సంగతులు ఓ అరగంట వల్లించాడు. అయినా తను పట్టించుకోలేదు.

ప్లాట్‌ఫారం మీద మరోసారి గంట మోగింది. రంగపతి చూస్తుండగానే ప్లాట్‌ఫారం జనంతో నిండిపోయింది. ఇలా చివరి క్షణంలో హడావిడి పడడం ఈ మనుషు

# కాషన్

లకు బాగా అలవాటయిపోయింది. మరో కొద్ది సేపట్లో రైలు వస్తుంది. ఆ పొడుగాటి ప్లాట్‌ఫారం మీద రైలు సుమారుగా ఎక్కడ ఆగుతుంది, ఆగితే అందులో తను ఎక్కాల్సిన థర్డుక్లాసు పెట్టెలు ఎక్కడుంటాయి, తను ఎక్కడ నుంచుంటే రైలు ఎక్కడం సులువవుతుంది ... ఇలా రక రకాల విషయాల గురించి రంగపతిలో ఆలోచన సాగుతూంది. అంతలో ఏదో కోలాహలం. కలకలం. రంగపతి తేరుకుని చూశాడు. ఓ ఇరవై మంది ఆడపిల్లలు ... పిక్నిక్‌కి బయల్దేరి వుంటారు. ఒకరినొకరు తోసుకుంటూ, ప్లాట్‌ఫారం మీది జనాన్ని తోసుకుంటూ, అల్లరిచేస్తూ, టైమైందని ఆదుర్దాపడుతూ పరిగెత్తుకుంటూ వస్తున్నారు. ఒక పంజాబీ డ్రస్సులో వున్న పిల్ల చేతిలోంచి ఫ్లాస్కు ధన్‌మని కిందపడి పోయింది. మూత వూడిపోయింది. లోపలున్న కాఫీ అంతా క్షణంలో నేలమీద పరుచుకు పోయింది. ఫ్లాస్కు లోపలి గాజుగొట్టం తాలూకు ముక్కలు కాఫీతో కలిసి మెరవడం మొదలు పెట్టాయి. ఫ్లాస్కు పడిపోగానే ఒక్క కేక పెట్టి ముందుకు పడబోయి నిలదొక్కుకుంది ఆ పంజాబీ డ్రస్సు పిల్ల. వెనకనే వస్తున్న మరో ఇంగ్లీషు డ్రస్సు పిల్ల




జెర్కింగుతో పట్టు ముందుకు పడిపోయింది. ఆ హడావిడిలో ఆ వెనకే వస్తున్న మరో తెలుగు డ్రస్సు అమ్మాయి చేతిలోని లెదరు సూట్‌కేసును కిందపడేసుకుంది. ఒక్క క్షణంలో ప్లాట్‌ఫారం యుద్ధం ముగిసిన యుద్ధరంగంలా తయారయింది. పాపమా పిల్లలు కిందపడ్డ సామాన్ని పైకి తీసుకునే లోపలే రైలు వచ్చేసింది.

ఇదంతా చూస్తున్న రంగపతికి మహా సరదాగావుంది... 'అంతేకావాలి!...!' రంగపతి తన థర్డుక్లాస్ పెట్టె కోసం చూసుకోవడంలో మునిగిపోయాడు. అంతవరకు ప్లాట్‌ఫారంమీద గుంపులు గుంపులుగావున్న జనం రైలు ఆగీ, ఆగకముందే ఒక్కసారిగా దండయాత్ర ప్రారంభించారు. ఇలాంటి సంఘటనలు ఇప్పటికి రంగపతి కొన్నివందల సార్లు చూశాడు. ఎన్నిసార్లు చూసినా అతనికి ఆ సంఘటన ఎప్పుడూ ఒకేమాదిరిగా కనిపిస్తుంది. జనంలో రైలు తొందరగా ఎక్కాలన్న తొందర తప్పించి ఎలా ఎక్కితే బాగుంటుంది, సాధారణంగా ఏ పెట్టెలు ఖాళీగా వుంటాయి అన్న ఆలోచనే వుండదు. తను చూసిన ప్రతిసారీ రైలు మొదటి పెట్టె చివరిపెట్టె ఖాళీగానే వుండేవి. ఇప్పుడూ అంతే. అది ఈ జనం గమనించరు. ఎదురుగావున్న మధ్య పెట్టెలకోసం ఎగబడతారు, తోసుకుంటారు. తన్నుకుంటారు. అంతేగాని చివరి పెట్టెలు ఖాళీగా వుంటాయని వాళ్ళకు తోచదు. అలా తోచడానికి ఏమంత తెలివితేటలు అవసరం లేదు. ఏమిటో ఈ మనుషులు.

రంగపతి ఎగబడుతున్న జనాన్ని చూసి ఓసారి సన్నగా నవ్వుకుని దాదాపు ఖాళీగా వున్న చివరిపెట్టె ఎక్కాడు... మామూలే. అక్కడ ఎక్కువ రద్దీ లేదు. పెట్టెలో ఒంటిగా వున్న సింగిల్ సీటుమీద కూచున్నాడు. సంచిగూడా తను కూచున్న సీటు మీదే ఒకమూలగా పెట్టుకున్నాడు ... తనకు సీటు దొరికింది. ఒక గొడవ వదిలిపోయింది. తాపీగా వూపిరి పీల్చుకుని కిటికీలోంచి ప్లాట్‌ఫారంమీదకు చూశాడు రంగపతి.

ఇంకా తలుపులదగ్గర మూగిన జనం తోవలపడే ప్రయత్నంలో వున్నారు. అందరికీ తొందరే! ప్రతివాడూ తనే ముందెక్కాలి.

అంతకంటే మరొకరేవరూ తనకన్న ముందెక్కకుండా చూడాలి. ఏం మనుషులో! ...క్రమశిక్షణలేని మనుషులు.

రంగపతికి ఈ కాలపు జనసమూహాన్ని చూస్తే ఒక రకమయిన చులకన... అలా అనడంకన్నా జాలి అనడం సమంజసం. మనుషులకు సరయిన ఆలోచనా విధానం లేదు. సరయిన క్రమశిక్షణ లేదు. తనలా చక్కగా ఆలోచించి పనులు చెయ్యడం ఈ జనానికి చేతకాదు. ప్రజలిలా గొర్రెల మందలా ఆలోచనలేకుండా పోతున్నారు. ఈ పోవడమన్నది కేవలం రైలు ఎక్కడం లాటి చిన్న చిన్న విషయాలలో కాదు. జీవితాలు చక్కబెట్టుకోవడం దగ్గర్నుంచి అంతే! తనలాగా క్రమబద్ధంగా జీవిత విధానాన్ని దిద్దుకోకపోబట్టే కదా ఆ కరణంగారి కొడుకులు అలా తయారయింది, తన శిక్షణలో పెరిగిన మధు తనమాట మీరగలడా తన ఇంటలో పెరిగిన పద్మ తన ఎదుట తలెత్తి సమాధానం చెప్పగలదా!

రంగపతిలో ఎప్పుడో తలెత్తిన ఈ రకమయిన ఆలోచన అతనితోపాటే పెరుగుతూ

## క్లాషన్

అతన్ని అతనికి తెలీకుండానే మామూలు మనుషులకు దూరంగా తీసుకుపోయింది. పోతూంది. సమాజం ఒక మహాప్రవాహమనీ, దానికున్న శక్తి అపారమయిందనీ, కొంత సంఘంతో రాజీపడుతూ దాని మార్గంలోని లాజిక్‌ను సానుభూతితో అర్థం చేసుకుంటూ సహజీవనం చెయ్యడం ఒకరకంగా తన విధి అని రంగపతికి ఎన్నడూ అనిపించలేదు. ఎంత సేపూ రంగపతికి కనిపించేదాన్ని తన కంటితో చూడడమూ తన మెదడుతో అన్వయించుకోవడమే తెలుసుగాని అది అలా కనిపించడంలోని వాస్తవమైన సహజత్వాన్ని చూడడం తెలీదు.

హైదరాబాదునుంచి రావాల్సిన రైలు ఇంకా వచ్చినట్టు లేదు. అవతలి ప్లాట్‌ఫారం మీద పద్మనాభం తారట్లాడుతున్నాడు. పద్మనాభాన్ని చూడగానే రంగపతికి అంజనేయశర్మ గుర్తుకు వచ్చాడు. అతనికి మధు అంటే అంత గిట్టకపోవడం ఏందుకో రంగపతికి అర్థంకాదు. ఇప్పటికీ విన్న హైదరాబాదునుంచి తిరిగివచ్చి మధును గురించి అతను చెప్పిన మాటలు తల్చుకుంటే రంగపతికి వొళ్ళంతా సలసల కాగిపోతోంది. మధు ఎవరో అమ్మాయితో రిక్షా దిగి సినిమాకి పోతున్నాట్ట. తను కళ్ళారా చూశాట్ట. తన సొంతం కళ్ళతో ఎవర్ని చూశాడో! గిట్టని [illegible]లు చెప్ప దలుచుకున్నవాడికి అసలు ఏమీ చూడకపోయినా చెప్పగలడు. మధు గురించి తనకు బాగా తెలుసుగనుకనే ఆ మాటలు అంత పట్టించుకోలేదు. శర్మ చెప్పింది రంగపతి నమ్మలేదు. మధును తను పెంచాడు. ఒక క్రమశిక్షణలో పెంచాడు. ఒక పద్ధతి ప్రకారం ఒక పథకం ప్రకారం పెంచాడు. మధు అలాటిపని చెయ్యడు. చెయ్యకూడదు. చెయ్యలేడు. అది తన విశ్వాసం. తనమీద తనకున్న గట్టినమ్మకం!

శర్మ మీద వచ్చిన ఆవేశాన్ని అదుపులోకి తెచ్చుకుని కిటికీలోంచి ప్లాట్‌ఫారం మీదకు చూశాడు. ఎక్కేజనం ఇంకా ఎక్కుతూనే వున్నారు. అందరికీ తొందరే! ఏదయినా అలా తలుపులదగ్గర కీచులాడుకునే జనాన్ని చూడడం సరదాగానే వుంటుంది రంగపతికి. పాపం ఎవరో ఆసామి ఒకచేత్తో గొడుగూ మరోచేత్తో సంచితోటీ గుంపును తోసుకుంటూ లోపలకు ఎక్కడానికి ధర్మయుద్ధం చేస్తున్నాడు దూరంగా—చూడడానికి అచ్చు తనలాగే వున్నాడు అతను కూడా! కాని ఎంతో తేడా!...రంగపతి అతనివంకే జాలిగా చూస్తున్నాడు...అసలే ఇబ్బంది పడుతున్న అతగాడికి మరొక ఇబ్బంది ఎదురయింది... వెనకనుంచి కోలాహలం! కలకలం!...ఆడ గుంపు. ఇంకా ఎక్కనే లేదన్న మాట!

పైకెక్కే ప్రయత్నంలో ఎవరికి వారికే వెనక్కి తిరిగిచూసే సమయం లేదు. అలా చూస్తే రైలు పెట్టె తలుపు నుంచి మరి రెండడుగులు దూరమైపోతామని భయం...ఎవరి గొడవ వారిది.

ఆడపిల్లల గుంపు పాపమా ఆసామి ఉనికిని గుర్తించినట్టే లేదు. అతన్ని ఒక్క తోపు తోశారు. అతనితోపాటు ఆ తోపుకు మరో ఇద్దరు తూలిపడిపోయారు. ఆ గుంపులో ఒకపిల్ల ముందుకు పోయే ప్రయత్నంలో అతగాని పైనుండి దాటి

## చిట్కాలు

పిలకపీగడలో సున్నపుతేటపసరు కలిపి గుడ్డమీద వేసి ప్రేలికి చుట్టుతూ ఉంటే గోరుచుట్టు తగ్గుతుంది.

ఒకముక్క ఆముదాన్ని కాసింత పాలమీగడలో రంగరిస్తే పేస్టులాగా తయారవుతుంది. దీన్ని గోరుచుట్టుపై పూస్తుంటే నయమవుతుంది.

లావు తగ్గడాన్కి చాలామంది ఉపాయాల కోసం వెతుకుతూంటారు. రెండు టీస్పూనుల తేనె ఒక గ్లాసుడు మంచినీళ్ళల్లో కలిపి ప్రతిరోజూ ఉదయాన్నే పుచ్చుకుంటూ ఉంటే లావు తగ్గుతుంది.

తేనె ఎన్నోరకాలుగా ఉపయోగపడుతుంది. తేనె త్రాగడం వలన శరీరానికి కాంతికూడా వచ్చేస్తుంది. మొహంమీద చర్మ సంరక్షణకు తేనెను మొహానికి కూడా రాసుకోవచ్చు.

పళ్ళ శుభ్రతలో ఎంత జాగ్రత్త తీసుకున్నా కొందరి నోటినుండి దుర్వాసన వస్తూనే ఉంటుంది. 'అస్ప్రిన్' గాని 'డెట్టాలిన్' గాని నీళ్ళల్లో కలిపి పుక్కిలిస్తూ ఉంటే క్రమంగా దుర్వాసన తగ్గుతుంది.

కంటి క్రింది నలుపుచారలు పోవాలంటే రోజూ డికాక్షన్‌ను దూదితో తీసుకుని కంటి క్రింది చారమీద పడేలా అద్దాలి. క్రమంగా ఫలితం కనిపిస్తుంది.

ఆవనూనె ముక్కుమీద మర్దించితే జలుబు తగ్గుతుంది.

ఉప్పు, నిమ్మరసంతో పళ్ళు తోముతూ ఉంటే తెల్లగా మెరిసేట్టు తయారవుతాయి.

తులసిఆకు రసంలో తేనె కలిపి పూటకో అరస్పూను చొప్పున మూడుపూటలా నాకిస్తుంటే చిన్న పిల్లల దగ్గులు నయమవుతాయి.

పంచదార కలపని కాఫీ డికాక్షన్ 3, 4 చుక్కలు ముక్కులో వేసుకుని పీల్చితే తలనొప్పి తగ్గుతుంది.

వసను కాల్చి బొగ్గుచేసి పసిపిల్లలకు తల్లిపాలల్లోగాని తేనెలోగాని కలిపి ఇచ్చినా లేక పాలిండ్లపై పూసి పాలు త్రాగించినా జలుబు, దగ్గు, జ్వరం తగ్గుతాయి.

ఆముదంలో పసుపు కలిపి కాళ్ళు పగిలిన చోట రాసుకుని స్నానం చేయాలి. అలా చేస్తుంటే త్వరగా కాళ్ళపగుళ్ళు తగ్గుతాయి.

— మూర్తిశ్రీ జయసౌజన్య

పారేసింది. మరో ఆడకూతురు సూట్ కేసును లోపలకు పంపే ప్రయత్నంలో ఆ పెద్దమనిషి బట్టలను ఒక నజి లీగా వేసుకుంది. రంగపతికి చిత్తదర్శిని

లోంచి రంగురంగుల వంకలను రకరకాల డిజైన్లలో చూస్తున్నట్టు వుంది... ఆ గుంపు మెదడున్న మనుషుల గుంపులా కనిపించలేదు రంగపతికి.

మరో కొద్ది సేపటికి ప్లాట్‌ఫారంమీద కొంత సద్దుమణిగింది. జనసమూహం పల్చబడింది. రంగపతి ఒకసారి సెట్టూర్చి సద్దుకు కూచున్నాడు. తను కూచున్న


# ...ఇంక ఇప్పుడు!




**ఈ తలనొప్పి మాత్ర మాత్రమే కలిగి ఉంది — హెచ్చు శక్తి + రక్షణ**

హెచ్చు శక్తి ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో బాధను తొలగించే అదనపు పదార్థములు ఉన్నాయి. అది త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా, ఉపశమనమును కలిగిస్తుంది.

రక్షణ ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో చాల కాలము వాడినా హానికరమైన చెడు ఫలితములను కలిగించే పదార్థములు ఏవి లేవు.

**తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒంటి నొప్పి, పంటి నొప్పి మరియు బహిష్టు రోజులలో**
**అవేదన్ ప్లస్‌ను వేసుకోండి.**

మోతాదు: ఒకే ఒక బిళ్ల చాలును (నొప్పి తీవ్రముగా ఉంటే రెండు బిళ్లలు వేసుకోండి).
20 బిళ్లల కుటుంబ ప్యాకులో కూడ లభిస్తోంది

ఈ. ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు చిహ్నం దీని లైసెన్సుడు ఉపయోగదారులు సారాభాయ్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

SQUIBB® SARABHAI CHEMICALS avedan® plus

Shilpi HPMA-2A/72 Tel

# కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములు

## ప్రసవ స్త్రీలకు పథ్యాపథ్యములు

**పథ్యములు :**

బన్‌రొట్టె, కాఫీ, ప్రసవమయిన దినంనాడు ఆ మర్నాడు పుచ్చుకోవచ్చును. ప్రసవించిన తరువాత, మూడోదినం నాడు చక్కగా ఉడికించి బాగా గంజి వార్చిన మంచి పాతబియ్యపు అన్నం తినవచ్చును. శొంఠి గూడా కలుపుకొని ఆవు నెయ్యివేసుకుని భుజించవచ్చును. కందికట్టూ అన్నం, తినవచ్చును. వంకాయ, బీరకాయ, మునగకాయ, పొడవాసబకాయ, వీని కూరలు బాగా ఉడికించి వార్చినవిగాని—వేపుడు కూరలుగాని తినవచ్చును. శుభ్రమైన నువ్వుల తెలకపిండిని అన్నంలో కలుపుకొని తినవచ్చును. వెల్లుల్లి పాయల్ని నూనెలోగాని, నెయ్యిలోగాని వేయించి తినవచ్చును. పురిటాళ్ళకు చేసే వంటకాలలో ఇంగువ వేయవచ్చును. ఇంగువ పోగిచిన చారూ అన్నం తినవచ్చును. ఎండుచేపలు, ఎండు మెత్తళ్ళు, కాల్చిన మాంసం తినవచ్చును. ప్రసవమయిన తరువాత 15 లేక 21 దినముల వరకూ మధ్యాహ్నం పూట మాత్రమే భోంచెయ్యడం మంచిది. రాత్రివేళ శుభ్రమైన పాలు త్రాగడం అవసరం. మరగుతున్న శుభ్రమైన మంచినీళ్ళలో ఇనుపమేకు ఎర్రగా కాల్చి ముంచి— ఆ నీళ్లను చల్లారబెట్టి— దాహమయినప్పుడు ఆ నీళ్ళు త్రాగుతూ ఉండాలి. మధ్యాహ్నం వేళ భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదు.

**అపథ్యములు :**

కొత్తబియ్యపు అన్నం, బిరుసుగా వుండే అన్నం, చల్దన్నం, తినకూడదు. పెరుగు, మజ్జిగ, మొదలగు శీతల పదార్థాలను అన్నంలో కలుపుకొని తినకూడదు. సులభంగా జీర్ణం కాని పదార్థాలను, వాతం చేసే పదార్థాలను చలవ చేసే పదార్థాలను, తినకూడదు. కూరలలో ముఖ్యంగా దుంపకూరల్ని తినకూడదు. ఈనుగాలిలో తిరగడం, తడి ప్రదేశంలో పని చెయ్యడం, చల్లని నీళ్ళు త్రాగడం, చల్లని నీళ్లలో స్నానం చెయ్యడం, బరువైన వస్తువులు ఎత్తడం యిట్లాంటి పనులుచేయకూడదు.

**సేకరణ: ఆకుండి నారాయణమూర్తి**

## కాషన్

పెట్టెల్లో గూడా చాలామందే ఎక్కారు. ఏదయినా పెద్ద ఇరుకుగా లేదు...ఎంతయినా చివరి పెట్టె గదా!...రంగపతి పక్కజేబులోంచి గడియారం తీసి చూసుకొన్నాడు. రైలు కదలాల్సిన టైముదాటి రెండు నిముషాలయింది. హైదరాబాదు నుంచి రావల్సిన రైలు ఇంకా రాలేదు. అది వస్తేగాని ఇది కదలదు—

రంగపతి తను చెయ్యాల్సిన ప్రయాణం గురించి ఆలోచనలో వున్నాడు. తనకు హాయిగా సీటు దొరికింది. అందులోనూ కిటికీపక్క సీటు. కదిలిపోయే చెట్లనూ, దిగిరిపోయే రంగురంగుల పిట్టలనూ, టిండలో మిలమిలలాడే వంటచేలనూ, దూరపుకొండలనూ చూస్తూ కూచోవచ్చు. ప్రయాణం విసుగు లేకుండా సాగిపోతుంది. తనుగూడా అందరిలా హడావిడిగానూ ఆలస్యంగానూ వచ్చివుంటే తనకీ సీటు దొరికేదేనా! అదే తనకూ మిగిలినవాళ్ళకూ వున్న వ్యత్యాసం!

హైద్రాబాదునుంచి రావాల్సిన రైలు గూడా వచ్చేసింది. పద్మనాభం కూతురు కోసం పెట్టెలు వెదుకుతుంటాడు.

ప్లాట్‌ఫారంమీద మరోసారి గంట మోగించారు. గార్డు ఈల వేశాడు. అమ్మయ్య! ఇక రైలు కదులుతుంది... హైదరాబాదులో మధును వెంటబెట్టుకుని వాడికి నచ్చిన మంచిబట్టలు కొనాలి. అమ్మాయికి కొనాల్సిన చీరలు కూడా వాడిచేతనే ఎన్నిక చేయించాలి. ఆ మూడు ముళ్ళూ వేయిస్తే చెల్లెలికిచ్చిన మాటను తను నిలబెట్టుకున్నవాడవుతాడు.

వచ్చిన బండిలో దిగినవాళ్ళు ఓవర్ బ్రిడ్జిమీదుగా వస్తున్నారు. పద్మనాభం గూడా వాళ్ళలో వుంటాడు...పాపం మంచివాడు.

తను కూచున్న రైలింకా కదల్లేదు. గార్డు ఈలవేసి గూడా చాలాసేపయింది. రైలు ఎందుకు కదల్లేదో రంగపతికి అర్థంకావటంలేదు. పెట్టె పక్కగా పోతున్న ఒక పోర్టర్ను పలకరించి అడిగాడు రంగపతి.

'ఏమయ్యా! రైలెందుకు కదల్లా?'

'రైలు కదిలి వెళ్ళిపోయిందండి...తమరెక్కడికి వెళ్ళాలి!...' ఎదురు ప్రశ్న వేశాడు పోర్టరు.

'అదేనయ్యా! హైద్రాబాదు...' రైలు వెళ్ళిపోయిందంటా డేమిటో అర్థంకాలేదు రంగపతికి.

'ఈ పెట్టె హైదరాబాదు పోయేది కాదు బాబూ!... బోర్డు చూళ్ళా!... ఇదిక్కడ ఆపేసి ఢిల్లీ బండికి తగిలిస్తారు...'

రంగపతి తొంగి చూశాడు. రైలు వెళ్లిపోయింది.

'తమరు హైద్రాబాదు వెళ్ళాలా బాబూ!' పక్కన కూచున్న పెద్దమనిషి అడుగుతున్నాడు. రంగపతికి వినిపించలేదు. హడావిడిగా గబగబ కిందకు దిగిపోయాడు ...రంగపతికి గుండెలు దడదడ కొట్టుకోసాగాయి.

'మామయ్యా నమస్కారం! ఏమిటిక్కడున్నారు?' అడుగుతున్నా రెవరో! రంగపతి తేరుకుని చూశాడు. ఎదురుగా మధు నిల్చుని వున్నాడు..

'ఎప్పుడొచ్చావురా!... ఖబరయినా లేకుండా వచ్చావేమిటి! కులాసాయేనా...' అడిగాడు రంగపతి...గుండెల్లో లేచిన దడ ఇంకా తగ్గలేదు.

'ఏంలేదు మామయ్యా!...ముందుగానే మీకు తెలియచెయ్యాల్సింది. కొన్ని కారణాల వల్ల అలా చెయ్యాల్సి వచ్చింది. మీరు నామాటను కాదనరని ధైర్యం చేశాను. ఈమె నా స్నేహితురాలు రజని. నాతోపాటే ఎం. ఏ దాకా చదివింది. మేము ఒకరినొకరం ప్రేమించుకున్నాం...నిన్ననే హైదరాబాదులో ఇద్దరమూ రిజిష్టరు మేరేజి చేసుకున్నాం. మీకు చెప్పకుండా ఇలా చేసినందుకు క్షమించండి మామయ్యా!...' చెప్పుకుపోతున్నాడు మధు. పక్కనున్న పిల్ల రంగపతికి నమస్కారం చేస్తోంది.

రంగపతి అన్నీ మర్చిపోయాడు. తనను తను మర్చిపోయాడు. అతని ప్రయత్నం లేకుండానే కళ్లవెంట రెండు నీటిబొట్లు రాలాయి.

'మామయ్యా!' పలకరించాడు మధు. రంగపతికి తన వునికి తను గుర్తించ డానికి కొన్ని క్షణాలు పట్టింది. కంటి వెంట నీరు కారిందని గ్రహించి పై పంచతో తుడుచుకున్నాడు...ఏమిటి! తనే మయ్యాడు...తనలో తప్పెక్కడుంది!...

'నమస్కారం బాబాయిగారూ!' అంది మళ్లీ రజని.

'సౌఖ్యంగా కలకాలం వుండు తల్లీ!... పద బాబూ! ఇంటికెడదాం పద. పద్మ ఇంటిదగ్గర...' ఇక మాట్లాడలేదు రంగపతి. ముగ్గురూ కదిలారు. ●

---


# మీ ఇంటి అందమే మీ ఆనందము



మీరు కట్టించు ఇల్లు, మీ జీవితాంతము కష్టపడి, పొదుపుగా చేర్చబడిన మీ కష్టార్జితముతో కొన్న స్థిరాస్తి. కన్న కలలు నిజమయ్యే శుభసమయము. దీనివల్ల కలుగు ప్రయోజనములను, మీ తరువాత తరములవారికికూడా శాశ్వతపరచుటకుగాను, కె.సి.పి. & దుర్గా సిమెంటుతో కట్టండి.

స్థిరముగా శాశ్వతముగా కట్టండి! కె.సి.పి. & దుర్గా సిమెంటునుపయోగించండి. ఆ సిమెంటు మీకు కావలసిన గుణములకంటె అధిక మోతాదులలో కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిబడుట, బీటలు వారకుండుట. త్వరగ గడ్డకట్టుట, చూడచక్కని మేలురకపు చక్కదనమును కన్పింపజేయుట మొదలగు గుణములను గల్గియున్నది. అంతేకాదు. కె.సి.పి. & దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత ఏమాత్రం కల్తీ జరిగినా మీకే తెలుస్తుంది!




## కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:

**ది కె.సి.పి. లిమిటెడ్,**
[illegible], మౌంటు రోడ్, మద్రాసు-6

**ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్,**
సేల్స్ ఆఫీసు—విజయవాడ




SISTA'S-KCP-188TEL